బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన యువజన సంఘం నాయకుడు

కొండమల్లేపల్లి, జూన్ 30 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను బీఆర్ఎస్ యువజన సంఘం మండలాధ్యక్షుడు రమావత్ తులసీరాం నాయక్ ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌లో శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతానికి కృషి చేయాలని సూచించినట్లు తులసీరాం నాయక్ తెలిపారు.

కేసీఆర్‌తో తులసీరాం నాయక్

లక్ష్మణ్‌రావు విగ్రహావిష్కరణలో శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఎమ్మెల్యే బాలూనాయక్, మాజీ మంత్రి జానారెడ్డి

మాజీ ఎంపీపీ లక్ష్మణ్‌రావు సేవలు చిరస్మరణీయం

- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి
- అంగడిపేట స్టేజీ వద్ద విగ్రహం ఆవిష్కరణ
- పాల్గొన్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ సీఎల్పీనేత జానారెడ్డి, ఎమ్మెల్యే బాలూనాయక్

పెద్దఅడిశర్లపల్లి, జూన్ 30 : మండలంలో సాగు,తాగు నీటి సాధనకు, పేద ప్రజలకు కోసం దివంగత నేత మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, మాజీ ఎంపీపీ కటికనేని లక్ష్మణ్‌రావు సేవలు చిరస్మరణీయమని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అంగడిపేట స్టేజీ వద్ద ఆయన 80 జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎమ్మెల్యే బాలూనాయక్, మాజీ సీఎల్పీ నేత జానారెడ్డితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని ఏఎమ్మార్పీ ప్రాజెక్టు సాధనలో ఆయన పాత్ర కీలక పాత్ర పోషించారన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి అని కొనియాడారు. మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి, ఎమ్మెల్యే బాలూనాయక్ మాట్లాడతూ జల సాధన సమితి ద్వారా ఈ ప్రాంత ప్రజలను సాగునీటి సాధనలో చైతన్య తీసువచ్చిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాస్కర్‌రావు, చందర్‌రావు, ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, దుశ్చర్ల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ తేరా సత్యనారాయణరెడ్డి, నాయకులు వీరమోని యల్లయ్య, కుక్కల గోవర్ధన్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి, ముచ్చర్ల ఏడుకొండల్, వీరమోని యల్లయ్య, మాధవరావు, తోటకూరి పరమేశ్ , పాండురంగారావు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ నివాళి

లక్ష్మణ్‌రావు విగ్రహావిష్కరణలో మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ హాజరై నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ముత్యంరావు, గోలిగిరి, అంజిరెడ్డి, శ్రీనివాస్, బొడ్డుపల్లి మహేందర్, సుధాకర్ ఉన్నారు.

అంకితభావంతో పని చేస్తేనే ప్రజల్లో గుర్తింపు

- మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్


సత్తయ్యను సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

చందంపేట(దేవరకొండ), జూన్ 30 : విధి నిర్వాహణలో అంకితభావంతో పని చేసినప్పుడే ప్రజల్లో గుర్తింపు ఉంటుందని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. దేవరకొండ డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తూ పదవీవిరమణ పొందిన వాంకుడోతు సత్తయ్య సన్మానంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

అనంతరం సత్తయ్యను శాలువా, పూలమాలలతో సన్మానించారు. బీఆర్ఎస్ నాయకులు తులసీరాంనాయక్, రాములునాయక్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని కలిగి ఉండాలి

- మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, జూన్ 30: ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి, పర్వతవర్ధిని సమేత శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థాన సప్తమ వార్షిక కల్యాణోత్సవంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఆయన వెంట రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ పాదూరి సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ దుండిగాల యాదమ్మశ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ జెట్టి లింగయ్య నాయకులు చిమట ఆంజనేయులు, వెంకన్న, నాగేందర్, రవి, వెంకన్న, ఎల్లయ్య పాల్గొన్నారు.

'యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి'

శెట్టిపాలెంలో యువతతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కట్టా మల్లేశ్‌గౌడ్

వేములపల్లి, జూన్ 30: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కట్టా మల్లేశ్‌గౌడ్ అన్నారు. మండలంలోని శెట్టిపాలెంలో ఆదివారం గ్రామ యువతతో కలిసి గంజాయి రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోకి మాదకద్రవ్యాలు రాకుండా యువత అడ్డుకోవాలన్నారు. గ్రామంలో ఎవరైనా గంజాయి, మత్తు పదార్థాలను అమ్మితే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో నక్క శ్రీధర్, ధూపాటి సందీప్, తంగెళ్ల సైదిరెడ్డి, కట్టా వినయ్‌కుమార్, రాచూరి రుషి, కుంచం మనోహర్, బంటు విజయ్, శ్రీకాంత్, మహేశ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

లైన్‌మన్‌కు సన్మానం

కాంతయ్యను సన్మానిస్తున్న ఏఈ ఆర్ఎన్‌జీ కుమార్, సిబ్బంది

కట్టంగూర్, జూన్ 30 : కట్టంగూర్‌లో లైన్‌మన్‌గా నిర్వర్తిస్తున్న బ్రాహ్మణ్లపల్లి కాంతయ్య ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం సబ్‌స్టేషన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఆర్ఎన్‌జీ కుమార్ మాట్లాడుతూ అంకితభావంతో పని చేస్తే మంచి గుర్తింపు వస్తుందన్నారు. అనంతరం కాంతయ్యను ఏఈతో పాటు సిబ్బంది శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. లైన్‌మన్లు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తాం

కట్టంగూర్ : పీఏసీఎస్ సమావేశంలో మాట్లాడుతున్న డీఏఓ శ్రవణ్‌కుమార్

తిప్పర్తి : సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ డైరెక్టర్ సంపత్‌రెడ్డి

- డీఏఓ శ్రవణ్‌కుమార్

కట్టంగూర్, జూన్ 30 : రైతు భరోసా అమలుపై పీఏసీఎస్ సర్వసభ్య సమావేశాల్లో రైతుల నుంచి సేకరించిన అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తామని డీఏఓ పాల్వాయి శ్రవణ్‌కుమార్ అన్నారు. రైతు భరోసాపై అభిప్రాయ సేకరణలో భాగంగా ఆదివారం కట్టంగూర్, కేతేపల్లి పీఏసీఎస్ కార్యాలయాల వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులకు పెట్టుబడి సాయం నిజమైన లబ్ధిదారులకు అందించేందుకు అభిప్రాయాలను సేకరిస్తునట్లు తెలిపారు. 43 పీఏసీఎస్ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి పథకం అమలుపై రైతుల నుంచి ఆభిప్రాయాలను సేకరిస్తునట్లు చెప్పారు. ఐదు ఎకరాల వరకు రైతు భరోసా అమలు చేయాలని సమావేశంలో రైతులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఆయా కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, కట్టంగూర్ పీఏసీఎస్ కార్యదర్శి బండ మల్లారెడ్డి వ్యవసాయ శాఖ అధికారులు శివరాంకుమార్, భి.పురుషోత్తం, క్లస్టర్ సీనియర్ ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌కుమార్, ఏఈఓలు పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

60 మంది రైతుల అభిప్రాయాలు సేకరించాం

- కోఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీనివాస్

నకిరేకల్ : తాటికల్ సహకార పరపతి సంఘం నుంచి రైతుబంధుపై 60 మంది రైతుల అభిప్రాయాలు సేకరించినట్లు కోఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రార్ గోలి శ్రీనివాస్ తెలిపారు. నకిరేకల్ మండలంలోని పీఏసీఎస్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆదివారం చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 10 ఎకరాల వరకూ రైతుబంధు ఇవ్వాలని, సాగుచేస్తున్న వారికే రైతు బంధు ఇవ్వాలని అధికారులను కోరారు. సమావేశంలో కోఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ మహమూద్ అలీ, ఏఈఓ వల్లెపు నాగరాజు, సీఈఓ జగన్‌మోహన్‌రెడ్డి, డైరెక్టర్లు సామ సత్తిరెడ్డి, మేడే లింగయ్య, నూకల యశోద, సిబ్బంది శీలం నాగరాజు, అభిమన్యు, రైతులు పాల్గొన్నారు.

రైతు భరోసాపై రైతుల నుంచి అభిప్రాయ సేకరణ

తిప్పర్తి : రైతు భరోసా పథకం పై సహకార బ్యాంకు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రైతు వేదికలో రైతుల అభిప్రాయ సేకరణ నిర్వహించారు.ఈ సందర్భంగా మెజార్టీ రైతులు మాత్రం పది ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ సంపత్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ జూకూరి రమేశ్, నాయకులు చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, ముత్తినేని శ్యాంసుందర్, సీఈఓ వైస్ చైర్మన్ కందుల రేణుక, డైరెక్టర్లు గోదాకృష్ణారెడ్డి, ఏఈఓ పాల్గొదన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించడమే ధ్యేయం: ఎమ్మెల్యే వీరేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్, జూన్ 30 : రైతులకు ఉచిత నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం కట్టంగూర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే అన్నారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, నాయకులు రెడ్డిపల్లి సాగర్, బెజవాడ సైదులు, దార భిక్షం, బూరుగు శ్రీను, వల్లపు శినివాస్‌రెడ్డి, రెడ్డిపల్లి వీరస్వామి, బండారు కృష్ణ, పెద్ది రవి, చింతల రవీందర్‌రెడ్డి, కాపుగంటి నరేశ్, ఆకుల కృష్ణ, బండారు ఆనంద్, దండెంపల్లి వెంకన్న, కొంపెల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటీకరణకు కుట్ర: సీపీఎం

చిట్యాల : సమావేశంలో మాట్లాడుతున్న వీరారెడ్డి

చిట్యాల, జూన్ 30 : కేంద్రం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసే కుట్ర చేస్తూ కార్పొరేట్ శక్తుల ఎజెండాను అమలు చేస్తున్నదని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి ఆరోపించారు. చిట్యాలలో ఆదివారం నిర్వహించిన ఆ పార్టీ నియోజకవర్గ స్థాయి శిక్షణ తరగతులలో ఆయన మాట్లాడారు. నీట్ అవకతవకలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ముల్కలపల్లి రాములు, జిట్ట నగేశ్, అవిశెట్టి శంకరయ్య, పెంజర్ల సైదులు, జిట్ట సరోజ, మల్లం మహేశ్, శ్రీను, అచ్చాలు పాల్గొన్నారు.

అందరికీ రుణ మాఫీ వర్తింపజేయాలి

శాలిగౌరారం: ప్రభుత్వం రైతులందరికీ అందిస్తామన్న రూ.2లక్షల రుణమాఫీలో ఎలాంటి కొర్రీలు పెట్టకుండా వర్తింపజేయాలని సీపీఎం మండల కార్యదర్శి చెలకాని మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2018 తర్వాత రుణాలు తీసుకున్న రైతులకు మాత్రమే రుణమాఫీని వర్తింపజేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. సమావేశంలో కల్లూరి లింగయ్య, చెలకాని కుమార్, బుచ్చిరాములు, గుండ్లపెల్లి వెంకన్న, డెంకల లింగయ్య ఉన్నారు.

సాగు చేసే రైతులందరికీ రుణమాఫీని వర్తింపజేయాలి

మునుగోడు/హాలియా : సాగు చేస్తున్న రైతులందరికీ కాంగ్రెస్‌ప్రభుత్వం అందించే రుణమాఫీని వర్తింపజేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాలియాలో ఆదివారం నిర్వహించిన పార్టీ నియోజకవర్గ స్థాయి మండల కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యుల మునుగోడు మండలం కల్వకుంట్ల గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి సాగు,తాగు నీరు అందించేందుకు పెండింగ్‌లో ఉన్న డిండి ఎత్తి పోతల పథకం, చర్లగూడెం రిజర్వాయర్ ప్రాజెక్టును పూర్తిచేసేందుకు అధిక నిధులను కేటాయించాలని అన్నారు. నగరీకరణ పేరుతో దేశంలో ఆరు లక్షల కోట్లు విలువైన ఆస్తులను కేంద్ర ప్రభుత్వం దాదాపు 200 బొగ్గు బావులను ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టారని ప్రభుత్వ రంగంలో గనులు లేకపోతే యువతకు ఉపాధి అవకాశాలు కనుమరుగవుతాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో రైతు భరోసాను ఎకరానికి రూ. 5 వేల నుంచి 7,500 పెంచి జమ చేస్తామని హామీ ఇచ్చారు. మునుగోడులో నాయ కులు బండశ్రీశైలం, మిర్యాల భరత్‌కుమార్, వరికుప్పల ముత్యాలు, బొందు అంజయ్య, పగిళ్ల మధు, బొందు నర్సింహ, పంతుల నర్సింహ , హాలియా సమావేశంలో నాయకులు కూన్ రెడ్డి నాగిరెడ్డి, చినపాక లక్ష్మినారాయణ, కొండేటి శ్రీను, అవుతా సైదయ్య, దైద శ్రీను పాల్గొన్నారు.

హాలియాలో మాట్లాడుతున్న ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

ఆసరా లబ్ధిదారులను మోసం చేస్తున్న ప్రభుత్వం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు లింగం గౌడ్

మర్రిగూడ, జూన్ 30: ఆసరా పెన్షన్ లబ్ధిదారులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెర్కు లింగం గౌడ్ విమర్శించారు. మండలకేంద్రంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికారంలోకి రాగానే వృద్ధులు, వితంతువులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6వేల ఇస్తానన్న సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు నోరు విప్పడం లేదన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పింఛన్‌దారులకు మద్దతుగా బీఆర్ఎస్ తరుపున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

65 ఏళ్లు నిండిన అంగన్‌వాడీలు విధులకు హాజరుకావొద్దు: సీడీపీఓ

మునుగోడు,జూన్ 30: మునుగోడు అంగన్‌వాడీ ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న 65 ఏళ్లు నిండిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు విధులకు హాజరు కావొద్దని సీపీడీఓ కవిత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.వీరి పదవీ విరమణ వయస్సును 65 ఏండ్లుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు.

వృద్ధ దంపతుల అదృశ్యం

మాడ్గులపల్లి, జూన్ 30: మండల కేంద్రానికి చెందిన వృద్ధ దంపతులు పదిరోజుల క్రితం అదృశ్యమయ్యారు. ఈ విషయమై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వారు కుమారులు ఈ నెల 17న స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బంధువులకు సమాచారం ఇచ్చినా కూడా వృద్ధ దంపతుల ఆచూకీ లభించలేదు. వృద్ధ దంపతులు గ్రామంలో సుమారు 75మంది వద్ద సుమారు రూ.2 కోట్ల వరకు అప్పుగా డబ్బులు తీసుకొని ఇంట్లో నుంచి వెళ్లిపోయినట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఈ విషయంపై వారి డబ్బులు ఇప్పించాలంటూ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

శాలిగౌరారం వాసికి డాక్టరేట్

రమేశ్

శాలిగౌరారం, జూన్ 30 : మండల కేంద్రంలోని మార్కెట్ కాలనీకి చెందిన వేముల రమేశ్ రాజస్థాన్ రాష్ట్రంలోని సన్‌రైస్ విశ్వ విద్యాలయం నుంచి డాక్టరేట్‌ను పొందాడు. కెమికల్ విభాగంలో పరిశోధనకు యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రకటించినట్లు రమేశ్ తెలిపారు. హైపర్ గ్లైసిమియా, డయాబెటిక్ కెమికల్ పరిశోధన విభాగంలో రీసెర్చ్ ఆన్ క్రిటికల్ స్టడీస్ ఆఫ్ సిథసిస్ ఆఫ్ సెరైన్ హెటిరో సైక్లిక్ నైట్రోజన్ అండ్ సల్ఫర్ పొటెన్షియల్ అమలైజ్ ఇనిహిబిటర్స్ అనే అంశంపై ప్రయోగాత్మక పరిశీలనా గ్రంథాన్ని అసిసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రతాప్‌భాను పర్యవేక్షణలో విశ్వవిద్యాలయంలో సమర్పించినట్లు తెలిపారు.

సేవే లక్ష్యంగా..

- నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలందిస్తున్న రాఘవేంద్ర

హాలియాలో దంతవైద్యం చేస్తున్న డాక్టర్ రాఘవేంద్ర (ఫైల్)

హాలియా, జూన్ 30 : తాను పుట్టి పెరిగి చదువుకున్న గ్రామానికి తన వంతు సేవా చేయాలనే లక్ష్యంతో హాలియాలో 15 ఏండ్ల క్రితం దంత వైద్య శాలను ఏర్పాటు చేసి పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు డాక్టర్ జలపాటి రాఘవేంద్ర. మండలంలోని రాజవరం గ్రామానికి వెంకటేశ్వర్లు ఆర్ఎంపీ. ఆయనకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. వెంకటేశ్వర్లు పిల్లల చదువు కోసం 30 ఏండ్ల క్రితం హాలియాకు వచ్చి స్థిరపడి ఆర్ఎంపీగా వైద్య సేవలు అందించారు. ముగ్గురు సంతానంలో మధ్య వాడైన రాఘవేంద్ర చెన్నైలో బీడీఎస్ పూర్తి చేసి కొన్నేండ్లు వైజాగ్ మెడికల్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేశాడు. అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశాలకు వెళ్లే అవకాశం వచ్చినా పుట్టి పెరిగిన ప్రాంతాలకు సేవ చేయాలనే లక్ష్యంతో దంత వైద్య శాలను ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నారు. సమయం దొరికినప్పుడల్లా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల, పేద విద్యార్థులకు ప్రభుత్వ వసతి గృహాలకు వెళ్లి వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నా. విద్యార్థులు, యువకులు, ఉపాధ్యాయులకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నారు.

విశ్వ బ్రాహ్మణ వివాహ పరిచయ వేదికకు విశేష స్పందన

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

రామగిరి, జూన్ 30 : విశ్వ బ్రాహ్మణ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం మిర్యాలగూడ జేఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వివాహ పరిచయ వేదికకు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ చొల్లేటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న సమాజంతో సేవా సంస్థ ఆధ్వర్యంలో వివాహ పరిచయ వేదిక నిర్వహించడం అభినందనీయమన్నారు. డీఎస్పీ టి.రాజశేఖర్ మాట్లాడుతూ వివాహ బంధం విశిష్టత ను వివరించారు. అనంతరం పరిచయ వేదికకు హాజరైన వధూవరుల ఫొటోలతో బయోడేటా ఎల్ఈడీ స్క్రీన్‌లో ప్రదర్శన చేసి పరిచయ కార్యక్రమం చేపట్టారు. వివిధ జిల్లాల నుంచి వధూ వరుల తల్లిదండ్రులు హాజరయ్యారు.

సంస్థ జిల్లా అధ్యక్షుడు దాసోజు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గడగోజు చంద్రశేఖర్, కొండోజు కృష్ణమాచారి, అన్నభీమోజు నాగార్జునా చారి, పెండోట సోము, పగిడిమర్రి వెంకటాచారి, సిరసనగండ్ల ఈశ్వరాచారి, కొండోజు మల్లికార్జునచారి, తాడోజు శ్రీనివాసాచారి, నారాబత్తుల శ్రీనివాసాచారి, బొడ్డుపల్లి రామకృష్ణ, కొండోజు కృష్ణామాచారి పాల్గొన్నారు.

వైద్యంలో నిర్లక్ష్యం వహించిన ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

మిర్యాలగూడ, జూన్ 30 : కంటి ఆపరేషన్‌లో నిర్లక్ష్యం వహించిన ప్రైవేట్ ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలని బాధితురాలిగుర్రంపోడు మండలానికి చెందిన బొంతు అంజయ్య ఆదివారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అంజయ్య తన భార్య వెంకటమ్మ కుడి కంటిలో కురుపు కావడంతో వైద్య చికిత్స కోసం మిర్యాలగూడలోని రాఫా కంటి దవాఖానకు వెళ్లగా ఈనెల 16న వైద్యులు ఆపరేషన్ చేసి కురుపును తొలగించారు. కాగా ఆపరేషన్ చేసే సమయంలో బీపీ, ఆరోగ్య పరిస్థితిని చెకప్ చేయకుండానే ఆపరేషన్ చేయడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లి ఎడమ కాలు, చెయ్యి పడిపోయింది. వెంటనే మెరుగైన చికిత్స కోసం నల్లగొండలోని మరో ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు పరీక్షించి హైబీపీతో మెడ నరాలు చిట్లి మెదడులో రక్తం గడ్డ కట్టిందని సర్జరీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుత ఆమె పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు స్పందించి ఆపరేషన్‌లో నిర్లక్ష్యం వహించిన ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

మహిళా మృతదేహానికి పోస్టుమార్టం

- ఐదు రోజుల క్రితం అంత్యక్రియలు

మిర్యాలగూడ, జూన్ 30: చనిపోయి అంత్యక్రియలు నిర్వహించిన అనంతరం ఓ మహిళా మృతదేహాన్ని పోలీసులు ఆదివారం వెలికితీసి పోస్టుమార్టం నిర్వహించారు. రూరల్ ఎస్ఐ నరేశ్. తెలిపిన వివరాల ప్రకారం..అవంతీపురం గ్రామానికి చెందిన శివనేని అరుణ (43) ఏడాదిన్నర కాలంగా యాద్గార్‌పల్లి శివారులోగల ఎస్ఎంఎస్ 9 ఆగ్రో ఆయిల్ మిల్లులో బస్తాలు కుట్టి కూలీ పనులు చేస్తున్నది. మే 31న మిల్లు వద్ద అస్వస్థతకు గురికావడంతో మిల్లు యాజమాన్యం ఆమెకు మిర్యాలగూడ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. అప్పటి నుంచి మెరుగైన వైద్యం కోసం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ కూడా విషమించడంతో హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించగా ఆరోగ్య విషమించి ఈనెల 25న అరుణ మృతిచెందింది.

కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. కాగా మృతురాలి కుమారుడు ప్రేమ్‌కుమార్ మిల్లులో పనిచేయడం వల్ల తన తల్లికి శ్వాస సంబంధాలు ఏర్పడ్డాయని, మిల్లు యాజమాన్యం సకాలంలో చికిత్స చేయించకపోవడం వల్ల తల్లి మృతి చెందిందని రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాంతో మిర్యాలగూడ తాసీల్దార్ హరిబాబు సమక్షంలో పూడ్చిన మృతదేహాన్ని వెలికితీయించి ప్రభుత్వ వైద్యులతో పోస్టుమార్టం నిర్వహించారు.

వెలిమినేడు పాల సంఘం చైర్మన్‌గా యాదయ్య

చైర్మన్ యాదయ్యను సన్మానిస్తున్న నాయకులు

చిట్యాల, జూన్ 30 : మండలంలోని వెలిమినేడు పాల సంఘం చైర్మన్‌గా మారగోని యాదయ్యను ఆదివారం ఎన్నుకున్నారు. అనంతరం యాదయ్యను పలువురు అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో సురకంటి సత్తిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, డైరెక్టర్లు దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఏనుగు మల్లారెడ్డి, ఏర్పుల నర్సింహ, ఏనుగు చంద్రకళ, ఉంగరాల సుభాశ్, అంతటి నర్సింహ, మెడబోయిన అంజయ్య, బొంతల అంజిరెడ్డి, మాజీ సర్పంచు దేశబోయిన మల్లమ్మ, గోలి గణేశ్, కాటం సత్తయ్య, దేశబోయిన లింగస్వామి పాల్గొన్నారు.

రేపు నకిరేకల్ ,చింతపల్లి మండల సర్వసభ్య సమావేశం

నకిరేకల్/మాల్, జూన్ 30: మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాల్లో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓలు చంద్రశేఖర్, సుజాత ఆదివారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు. మండలంలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను సంబంధిత అధికారులు తీసుకొని రావాలని కోరారు. చింతపల్లిలో ఎంపీపీ,